## ఆయన కళ్లు సజీవం

కోల్‌సిటీ, జూన్ 19: జనగామకు చెందిన నీలం వెంకటరాజం (79) అనే సింగరేణి రిటైర్డ్ కార్మికుడు ఆదివారం ఆత్మహత్య చేసుకోగా, ఆయన నేత్రాలను దానం చేశారు. సదాశయ ఫౌండేషన్ టెక్నీషియన్ ఆరిఫ్ ద్వారా నేత్రాలను సేకరించి హైదరాబాద్‌లోని వాసన్ ఐ బ్యాంక్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ ప్రతినిధి వాసు మాట్లాడారు. ఇద్దరు అంధులకు వెలుగులు ప్రసాదించిన వెంకటరాజం చూపు సజీవంగా ఉంటుందన్నారు. వెంకటరాజం మరణ వాంగ్మూలంలో తన పార్థివ దేహాన్ని మెడికల్ కాలేజీకి అప్పగించాలని రాసినా పోస్టుమార్టం చేయడంతో దానిని స్వీకరించేందుకు అధికారులు నిరాకరించారు. నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులు జయ, రాజేందర్, హనుమక్క, హనుమయ్య, అంజయ్య, సంధ్య, శ్రీధర్, సుధాకర్, వెంకటేశ్వర్లు అభినందించారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం 16k to 18k ఏజెంట్ కమీషన్ 3k, Ph: 9640258899, 9640468899.
NT-307988-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

# ఉద్యమంలా హరితహారం

■ మంత్రి కొప్పుల ఈశ్వర్ ■ నేరెళ్ల గ్రామంలో హరితోత్సవం
■ పాల్గొన్న జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత, డీసీఎమ్మెస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి

ధర్మపురి, జూన్ 19: తెలంగాణ సర్కార్ హరితహారం కార్యక్రమాన్ని ఉద్యమంలా చేపడుతున్నదని, సీఎం కేసీఆర్ ముం దు చూపున్న వ్యక్తి అని మంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం నేరెళ్ల గ్రామంలోని సోషల్ ఫారెస్ట్‌లో హరితహారం కార్యక్రమంలో భాగంగా జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత, డీసీఎమ్మెస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డితో కలిసి మంత్రి ఈశ్వర్ మొక్కలు నా టారు. అనంతరం మాట్లాడుతూ, హరితహారం కార్యక్రమం తొమ్మిదో విడుతలోకి అడుగు పెడుతున్నామని, రాష్ట్రవ్యాప్తంగా 230 కోట్ల మొక్కలు పెంచాలని ప్రభుత్వం నిర్ణయించిందని, ఇందులో అందరూ భాగస్వాములై కార్యక్రమాన్ని విజయవం తం చేయాలని పిలుపునిచ్చారు. ఉద్యమంలా చేపడుతున్న తెలంగాణకు హరితహారం కార్యక్రమం వల్ల రాష్ట్రంలోని పట్టణాలు, పల్లెలు పచ్చదనంగా మారిపోయాయని వివరించారు. ఈ సందర్భంగా గ్రామం లో రూ.65 లక్షలతో చేపట్టే సీసీ రోడ్లు, మేదరి సంఘం, ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో కలెక్టర్ యాస్మిన్ బాషా, జడ్పీటీసీ బత్తిని అరుణ, సర్పంచ్ పలిగిరి వసుంధర–సత్యం, ఏఎంసీ చైర్మన్ అయ్యోరి రాజేశ్, ఎంపీటీసీ రెడ్డవేని సత్యం తదితరులున్నారు.


నేరెళ్లలో సీసీ రోడ్డు నిర్మాణ శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి ఈశ్వర్


కథలాపూర్: మొక్కను నాటుతున్న లోక బాపురెడ్డి


కోరుట్ల రూరల్: మాదాపూర్‌లో మొక్కలు నాటుతున్న జడ్పీటీసీ లావణ్య


కోరుట్ల రూరల్: సంగెంలో మొక్క నాటుతున్న చీటి వెంకట్రావు

# గ్రామాల్లో హరితోత్సవం

■ పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు ■ మొక్కల పంపిణీ

మేడిపల్లి, జూన్ 19 : కొండాపూర్ గ్రామంలో నిర్వహించిన హరితోత్సవం కార్యక్రమంలో జగిత్యాల అడిషనల్ కలెక్టర్ మంద మకరందతో కలిసి జడ్పీ ఉపాధ్యక్షుడు వొద్దినేని హరిచరణ్‌రావు మొక్కలు నాటారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి రామానుజాచారి, సర్పంచ్ ద్యావనపెల్లి అభిలాశ్, పీడీ లక్ష్మీనారాయణ, పంచాయతీ రాజ్ డీఈ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

మేడిపల్లి, భీమారం మండలాల్లో జడ్పీ ఉపాధ్యక్షుడు వొద్దినేని హరిచరణ్‌రా వు, ఎంపీపీ దోనకంటి ఉమాదేవి, మండల ప్రత్యేకాధికారి రామానుజాచారి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు మొక్కలను పంపిణీ చేశారు. గ్రామ శివారులో మొక్కలు నాటారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్లు, వార్డు సభ్యులు, పంచాయితీ కార్యదర్శులు, అంగన్‌వాడీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కోరుట్ల రూరల్, జూన్ 19: మున్సిపల్ ఆధ్వర్యంలో వెంకటసాయి నగర్‌లో హరితోత్సవం నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నం లావణ్య ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. అలాగే కోరుట్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో ప్రిన్సిపాల్ నీలి వాసవి హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. పోలీస్ స్టేషన్‌లో సీఐ ప్రవీణ్ కుమార్ మొక్కలు నాటారు. కార్యక్రమంలో మున్సిపల్ ఉపాధ్యక్షుడు గడ్డమీది పవన్, కమిషనర్ ఎండీ అయాజ్, కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది, ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

రాయికల్, జూన్ 19: మున్సిపల్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హరితోత్సవాన్ని నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు పాల్గొని పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి ఇంటింటికీ మొక్కలు పంపిణీ చేశారు. అలాగే హరితహారం కార్యక్రమంలో బాగా పని చేసిన సిబ్బందికి, మొక్కలు కాపాడిన మహిళలను అధికారులు, ప్రజాప్రతినిధులు సన్మానించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ రమాదేవి, కమిషనర్ గంగుల సంతోష్ కుమార్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, ఏఈ ప్రసాద్, మున్సిపల్ సిబ్బంది, మెప్మా, ఆర్పీలు, మహిళా సంఘాల సభ్యులు, అంగన్ వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

మెట్‌పల్లి, జూన్ 19: పట్టణంలోని 13వ వార్డు (రేగుంట) శివారులో మున్సిపల్ ఆధ్వర్యంలో హరితోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత, మెట్‌పల్లి ఇన్‌చార్జి ఆర్డీవో వినోద్‌కుమార్, మున్సిపల్ ఉపాధ్యక్షుడు బోయినపల్లి చంద్రశేఖర్‌రావు మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. నాటిన ప్రతి మొక్కనూ సంరక్షించాలని ఈ సందర్భంగా వారు సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్‌గౌడ్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పట్టణంలోని రేణుకా ఎల్లమ్మ ఆలయ ఆవరణలో హరితోత్సవం సందర్భంగా ఈత మొక్కలు నాటారు. బీఆర్ఎస్ నాయకులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత, ఉపాధ్యక్షుడు బోయినపల్లి చంద్రశేఖర్‌రావు, కమిషనర్ జగదీశ్వర్‌గౌడ్, నాయకులు పూదరి సుధాకర్‌గౌడ్, నర్సాగౌడ్, సత్యనారాయణ గౌడ్ పాల్గొన్నారు.

మెట్‌పల్లి పోలీస్‌స్టేషన్‌లో డీఎస్పీ రవీందర్‌రెడ్డి, సీఐ లక్ష్మీనారాయణ మొక్కలు నాటి నీరు పోసారు. కార్యక్రమంలో మెట్‌పల్లి, ఇబ్రహీంపట్నం ఎస్ఐలు శ్యామ్‌రాజ్, ఉమాసాగర్, మన్మథరావు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కోరుట్ల రూరల్, జూన్ 19: మాదాపూర్ గ్రామంలో జడ్పీటీసీ దారిశెట్టి లావణ్య, జిల్లా సర్పంచుల ఫోరం గౌరవాధ్యక్షుడు దారిశెట్టి రాజేశ్ దంపతులు, సంగెం గ్రామంలో రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షుడు చీటి వెంకట్రావు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి కేసీఆర్ హరిత తెలంగాణే లక్ష్యంగా హరితహారం కార్యక్రమాన్ని ప్రారంభించారని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యతలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో సర్పంచులు, ఎంపీటీసీలు, సహకార సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు, మహిళలు పాల్గొన్నారు.

జగిత్యాల రూరల్, జూన్ 19: మోరపెల్లి గ్రామంలో హరితోత్సవంలో భాగంగా జగిత్యాల పీఏసీఎస్ చైర్మన్ పత్తిరెడ్డి మహిపాల్ రెడ్డి మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంపీవో రవిబాబు, ఉప సర్పంచ్ మ్యాడవేని రామ్మోహన్, ఎంపీటీసీ భూమారెడ్డి, వార్డు సభ్యులు లింగన్న, తిరుపతి, ఫీల్డ్ అసిస్టెంట్ గంగాధర్, కారోబార్ శ్రావణ్‌కుమార్ పాల్గొన్నారు.

కొడిమ్యాల, జూన్ 19: మండల పరిషత్ కార్యాలయానికి వెళ్లేదారిలో ఎంపీపీ మేన్నేని స్వర్ణలత, జడ్పీటీసీ పునుగోటి ప్రశాంతి మొక్కలు నాటారు. మండలంలోని అన్ని గ్రామాల్లో సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు మొక్కలు నాటారు. మండలకేంద్రంలోని పంప్‌హౌస్ వద్ద దశాబ్ది వనాన్ని ఏర్పాటు చేశారు. దాదాపు 400 మొక్కలు నాటి కంచె ఏర్పాటు చేశారు. మండలంలోని 24 గ్రామాల్లో 4190 మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంపీడీవో పద్మజరాణి, ఎంపీవో ప్రవీణ్, ఏపీవో సతీశ్, విండో చైర్మన్లు మేన్నేని రాజనర్సింగరావు, పొలు రాజేందర్, వైస్ ఎంపీపీ ప్రసాద్ ఉన్నారు.

రాయికల్, జూన్ 19: భూపతిపూర్‌లో జడ్పీటీసీ జాదవ్ అశ్విని మొక్కలు నాటారు. అనంతరం హరితహారం సిబ్బందిని సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ సంధ్యారాణి, వైస్ ఎంపీపీ మహేశ్వర్‌రావు, ఎంపీడీవో సంతోష్ కుమార్, సర్పంచులు ఎంపీటీసీలు, ఉప సర్పంచులు పాల్గొన్నారు.

మల్యాల, జూన్ 19: మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఎంపీపీ విమల, డీఎల్‌పీవో కనకదుర్గ, ఎంపీడీవో వెంకటేశం, తహసీల్దార్ సుజాత మొక్కలు నాటారు. జడ్పీటీసీ కొండపలుకుల రామ్మోహన్‌రావు నియోజకవర్గవ్యాప్తంగా నిర్వహించే కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎమ్మెల్యే రవిశంకర్‌తో కలిసి గంగాధరలో పాల్గొన్నారు. కార్యక్రమంలో సహకార సంఘ అధ్యక్షులు సాగర్‌రావు, రాంలింగారెడ్డి, మధుసూదన్‌రావు, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు మిట్టపల్లి సుదర్శన్, వైస్ ఎంపీపీ పోతా ని రవి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, కార్యదర్శులు, ప్రత్యేకాధికారులు పాల్గొన్నారు.

మెట్‌పల్లి రూరల్, జూన్, 19: వెల్లుల్ల, చౌలమద్ది, మెట్లచిట్టాపూర్, విట్టంపేట, మేడిపల్లి, బండలింగాపూర్, వేంపేట, రామలచ్చక్కపేట, ఆత్మనగర్, ఆత్మకూర్ తదితర గ్రామాల్లో మొక్కలు నాటారు. వెల్లుల్లలో సర్పంచ్ గూడూరు రజిని, ఎంపీపీ మారు సాయిరెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నేత డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, డీపీవో, డీఎల్‌పీవో శ్రీనివాస్, ఎంపీడీవో భీమేశ్‌రెడ్డి, ఎంపీవో మహేశ్వర్‌రెడ్డి, ఏపీవో తిరుపతి పాల్గొన్నారు. కార్యక్రమాల్లో సర్పంచులు గడ్డం లింగారెడ్డి, బద్దం శేఖర్‌రెడ్డి, ఆకుల రాజారెడ్డి, పీసు తిరుపతిరెడ్డి, జంగిటి అంజయ్య, నల్ల యమున, గజ్జల నరేశ్, జరుపుల శ్రీనివాస్, చౌట్‌పల్లి లావణ్య, ఎంపీటీసీలు, ఉప సర్పంచులు, పంచాయతీ పాలకవర్గ సభ్యులు, ప్రత్యేకాధికారులు తదితరులు పాల్గొన్నారు.

కథలాపూర్, జూన్ 19: మండలంలోని అన్ని గ్రామాల్లో హరితోత్సవం నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు మొక్కలు నాటారు. కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి, ఎంపీపీ జవ్వాజి రేవతి, ఎంపీడీఓ జనార్దన్, సర్పంచులు, ఎంపీటీసీలు, సింగిల్ విండో చైర్మన్లు, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

గొల్లపల్లి, జూన్ 19: దట్నూర్ ఎంపీయూపీఎస్ పాఠశాల ఆవరణలో రాష్ట్ర, జిల్లాస్థాయి హరిత మిత్ర అవార్డు గ్రహీత, హెచ్‌ఎం జూపాక సుదర్శన్ ఆధ్వర్యంలో హరితోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రకాల పూల మొక్కలు, నీడనిచ్చే మొక్కలు నాటారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆకుల పావని–నగేశ్ గౌడ్, ఉప సర్పంచ్ మీసాల పోచమ్మ–వినోద్, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ బిసగొని గంగాజల, వైస్ చైర్మన్ ఎనగందుల మొగిలి, వార్డు సభ్యులు పారుపల్లి చిరంజీవి, వసంత, ఉపాధ్యాయులు రాచకొండ హరికృష్ణ, జెట్టి లక్ష్మీనర్సయ్య, ప్రతాప నాగరాజు, చింత మాధవి, విద్యార్థులు పాల్గొన్నారు.

మల్లాపూర్, జూన్ 19: మండలంలోని అన్ని గ్రామాల్లో హరితోత్సవం వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లోని అధికారులు, ప్రజాప్రతినిధులు మొక్కలు నాటారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ కాటిపల్లి సరోజన, జడ్పీటీసీ సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, డీపీవో దేవరాజ్, డీఎల్‌పీవో శ్రీనివాస్, తహసీల్దార్ రవీందర్, ఎంపీడీవో రాజశ్రీనివాస్, ఎస్ఐ నవీన్‌కుమార్, ఎంపీవో జగదీశ్, ఏవో లావణ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కదుర్క నర్సయ్య, ఆర్బీఎస్ మండలాధ్యక్షుడు కొమ్ముల జీవన్‌రెడ్డి, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు మైదాస్ శ్రీనివాస్, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు ఏనుగు రాంరెడ్డి, సర్పంచ్ భూక్యా గోవింద్‌నాయక్, పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, సింగిల్ విండో చైర్మన్లు పాల్గొన్నారు.

గొల్లపల్లి, జూన్ 19: వెనుగుమట్లలో సర్పంచ్ గుడ్ల లక్ష్మి–రాజేశం ఆధ్వర్యంలో క్రీడా ప్రాంగణం, రైతు వేదికల్లో మొక్కలు నాటారు. గ్రామంలో బతుకమ్మలతో ర్యాలీ నిర్వహించారు. దట్నూర్ గ్రామంలో రోడ్డుకిరువైపులా మార్కెట్ కమిటీ చైర్మన్ కాంపెల్లి హన్మాండ్లు, సర్పంచ్ ఆకుల పావని–నగేశ్ ఆధ్వర్యంలో గ్రామస్తులు మొక్కలు నాటారు.

పెగడపల్లి, జూన్ 19: మ్యాకవెంకయ్యపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ లోక నిర్మల–మల్లారెడ్డి పాల్గొని మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంపీడీవో పుల్లయ్య, ఎంపీవో మహేందర్, ఈజీఎస్ ఏపీవో వేణు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ ప్రత్యేకాధికారులు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఆశ కార్యకర్తలు, వీవోఏలు, పాలకవర్గ సభ్యులున్నారు.

వెల్గటూర్, జూన్ 19: వెల్గటూర్ మండలకేంద్రంతో పాటు కిషన్‌రావుపేట, పైడిపల్లి, రాజక్కపల్లి గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలో మొక్కలు నాటారు. ఎండపల్లి మండలంలోని గొడిసెలపేట, కొత్తపేట, ఎండపల్లి తదితర గ్రామాల్లో మొక్కలు నాటారు. కార్యక్రమంలో సర్పంచులు గంగుల నగేశ్, మారం జలేంధర్‌రెడ్డి, బోడకుంటి రమేశ్, మేర్గు కొమురయ్య, మేర్గు మురళి, మెతుకు స్వరూప–స్వామి, కొమ్ము రాంబాబు, ఎంపీడీవో ఆకుల సంజీవరావు, కార్యదర్శులు హఫీజ్, కృష్ణారెడ్డి, తిరుపతి మహిళలు తదితరులు ఉన్నారు.